## పనివిద్య - విషయసూచిక


## 6 నుండి 8 తరగతులు



| తరగతి | ప్రధాన అంశము | ఉప అంశము | పేజీ |
|---|---|---|---|
| | **పనివిద్య నేపథ్యం - ఆవశ్యకత** | | 1-6 |
| | **ఉపాధ్యాయ సూచనలు** | | 7 |
| | **పనివిద్య - ప్రధాన అంశములు** | | 8-39 |
| 9. | 1. పౌష్టికాహారము | సామూహిక భోజన కార్యక్రమాలు | 40-41 |
| | 2. ఆరోగ్య విద్య | స్వచ్ఛందసంస్థలు, సామాజికసేవలు మరియు ప్రాథమిక నర్సింగ్‌లో మెళకువలు | 42 |
| | | ప్రాథమిక నర్సింగ్ సేవలు రక్త మరియు అవయవదాన ప్రచారము | 43 |
| | 3. జనాభా విద్య | జనాభా - అక్షరాస్యత | 44 |
| | 4. సాంస్కృతిక వైవిధ్యం - వినోదము | చేతివృత్తులు | 45 |
| | 5. సామాజిక అంశాలపై అవగాహన - స్పందన | పాఠశాల స్థాయిలో సేవాభావాన్ని పెంపొందించడం | 46 |
| | 6. సమాచారము - డాక్యుమెంటేషన్ | డాక్యుమెంటేషన్ | 47 |
| | 7. వస్తువులు - నమూనాల తయారీ | వ్యాజిలిన్ తయారీ | 48 |
| | 8. గృహయాజమాన్యము | గృహోపకరణాలు - మరమ్మత్తు | 49 |
| | 9. వినియోగదారుల విజ్ఞానము | వినియోగదారుల విజ్ఞానము - సమాజచైతన్యం | 50-51 |
| | 10. పర్యావరణ విద్య | కాలుష్యము | 52 |

| తరగతి | ప్రధాన అంశము | ఉప అంశము | పేజీ |
|---|---|---|---|
| 10 | 1. పౌష్టికాహారము | సంప్రదాయ ఆధునిక వంటపాత్రలు పరికరాలు మరియు పనిముట్లు | 53 |
| | 2. ఆరోగ్య విద్య | బాడీమాస్ ఇండెక్స్ (B.M.I.) లెక్కింపు | 54 |
| | 3. జనాభా విద్య | లింగవివక్షత | 55 |
| | 4. సాంస్కృతిక వైవిధ్యం – వినోదము | జానపదకళలు | 56 |
| | 5. సామాజిక అంశాలపై అవగాహన – స్పందన | సమాచారహక్కు చట్టము–2005 (R.T.I. 2005) | 57 |
| | 6. సమాచారము – డాక్యుమెంటేషన్ | తర్జుమా–ఫ్రీలాన్సింగ్ | 58 |
| | 7. వస్తువులు – నమూనాల తయారీ | వాషింగ్ పౌడర్ తయారీ | 59–60 |
| | 8. గృహయాజమాన్యము | – నీటిని ఆదాచేయుట, ఇంకుడుగుంతల ఏర్పాటు, వాటర్ హార్వెస్టింగ్ | 61 |
| | | – ఇంటి బడ్జెట్ | 62 |
| | 9. వినియోగదారుల విజ్ఞానము | వినియోగదారుల విజయాలు, నివేదిక తయారీ | 63 |
| | 10. పర్యావరణ విద్య | ఆవాసము – కేస్ స్టడీ | 64 |


**పాఠశాల మొత్తంగా చేపట్టవలసిన కార్యక్రమాలు**


| | | |
|---|---|---|
| 1. | బాలసభ నిర్వహణ | 65 |
| 2. | పారిశుధ్య అలవాట్లు | 66–67 |
| 3. | లింగవివక్షత మరియు వికలాంగుల సమస్యల అవగాహన | 68 |
| 4. | స్థానిక కళాకారులచే పాఠశాలలో ప్రదర్శన ఏర్పాటు | 68 |
| 5. | జాతీయ పండుగల సందర్భంగా పాఠశాల నిర్వహించే కార్యక్రమాలు | 69 |
| 6. | బాల్యవివాహాలు మరియు బాలల హక్కులపై అవగాహనా కార్యక్రమాలు | 70 |
| 7. | పాఠశాల కార్యక్రమాలపై డాక్యుమెంటేషన్ | 71 |
| 8. | వస్తువుల నమూనాల తయారీ | 72 |
| 9. | పాఠశాలలో, ఇంటిలో విద్యార్థులు చేయవలసిన పనులు | 73 |
| 10. | వినియోగదారుల హక్కులు | 74 |
| 11. | పర్యావరణ పరిరక్షణ | 75 |


పౌష్టికాహారం
ఆహారం-రకాలు
తొందరగా పాడయ్యేవి (Pereshable)
ఎక్కువకాలం నిలువ వుండేవి (Non-Pereshable)
వండితినేవి
వండకుండా తినేవి
ఇంట్లో తయారుచేసేవి
మార్కెట్‌లో లభించేవి
వృక్ష సంబంధమైనవి
జంతు సంబంధమైనవి
ఆహారపదార్థాలు
ధాన్యాలు
చిరుధాన్యాలు
పప్పులు
నూనెగింజలు
మసాలదినుసులు
ఆకుకూరలు
కూరగాయలు
పండ్లు
ఆహారం-అపోహలు
ఆహారం-ఆరోగ్యం
పోషకాహార లోపాలు
న్యూనతా వ్యాధులు
కలుషితాహార వ్యాధులు
ఆహారం ఉత్పత్తి
పంపిణి - వినియోగం
వ్యవసాయదారులు
దళారులు
కొనుగోలుదారులు
వినియోగదారులు
కొనుగోలు
వినియోగంలో
జాగ్రత్తలు
వ్యర్థాన్ని
తగ్గించడం
ఆహారపు అలవాట్లు
శుభ్రత
కుటుంబపరంగా
సంస్కృతిపరంగా
భౌగోళికంగా
కాలానుగుణంగా
ఆధునికతపరంగా
ఆహారం-పోషకాలు
పిండిపదార్థాలు
మాంసకృత్తులు
క్రొవ్వులు
ఖణిజలవణాలు
నీరు
పీచుపదార్థాలు
ఆహారం-నిలువ
ఎండబెట్టడం
ఉప్పు కలపడం
వేయించడం
శీతలీకరణం మొ॥వి
ఆహారం-తయారీ
(వండడం)
వంటపాత్రలు
వంటపరికరాలు
(Onizy, Cooker etc.)
వండడం - జాగ్రత్తలు
వంటగది, పాత్రల శుభ్రత
వంటపాత్రలు, పరికరాలు,
పనిముట్ల భద్రత
ఆహారం-పరిశోధన
పరిశోధనా
సంస్థలు
(NIN, FRI ok)
పరిశోధకులు
(శాస్త్రవేత్తలు)


గృహయాజమాన్యము
ఇంటి బడ్జెట్
ఆదాయ వనరులు
ఖర్చు-రకాలు
ఇల్లు-పనిముట్ల వాడకం-భద్రత
చాకు, కత్తి, స్క్రూడ్రైవర్ వంటి పనిముట్లు ఉపయోగించడం
వాడిన తరువాత భద్రపరచడం
ఇల్లు పరిసరాల పరిశుభ్రత
పరిసరాల శుభ్రత
వస్తువుల శుభ్రత
ఇంట్లో వస్తువుల అమరిక
వస్తువులను సరియైన స్థానంలో ఉంచడం
వాడిన తర్వాత సర్దడం
మొక్కల పెంపకం
వాడిన నీరు మొక్కలకు మళ్ళించడం
పూలకుండీల తయారీ
పెరటితోట పెంచడం
వనరుల వినియోగం
విద్యుత్తు వృధాను అరికట్టడం
నీటిని పొదుపుగా వాడడం
ఇంటిభద్రత
చెత్తను తొలగించడం
నీరు నిలువ ఉంచకుండా చూడడం
రంగులు, సున్నం వేయడం
గృహోపకరణాల మరమ్మత్తు
ఫ్యూజ్ వేయడం
లీకవుతున్న నల్లా రిపేరు

# 9వ తరగతి

## పౌష్టికాహారము

**ఉపఅంశము** : సామూహిక భోజన కార్యక్రమము

**కృత్యము** : పదవతరగతి వీడ్కోలు సమయంలో సామూహిక భోజన కార్యక్రమ నిర్వహించడం.

**ఆశించే ఫలితము** :
1. వ్యవస్థీకృత నైపుణ్యాలను పెంపొందించుకుంటారు.
2. బాధ్యతలను పంచుకొని, కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తారు.
3. వివిధ రకాల వంటకాలు తయారుచేస్తారు.
4. భోజన కార్యక్రమాన్ని ఏర్పాటుచేయడం తెలుసుకుంటారు.
5. వడ్డించడం, అందరితో కలిసి తినడం, ఆహారాన్ని పంచుకోవడం ద్వారా ఆనందాన్ని పొందుతారు.

**ఉపాధ్యాయునికి సూచనలు** :
- ❖ చర్చ, ప్రదర్శన ద్వారా కృత్యాన్ని చేపట్టాలి.
- ❖ 10వ తరగతి వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటుపై ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, 9వ తరగతి విద్యార్థులతో సమావేశాన్ని ఏర్పాటుచేయడం, చర్చించడం.
- ❖ వీడ్కోలు కార్యక్రమం – తేదీ, సమయము, స్థలము, ముఖ్యఅతిథి, సాంస్కృతిక కార్యక్రమాలు, తయారుచేయవలసిన వంటకాల జాబితా–మెనూ మొదలైన అంశాలను చర్చించడం.
- ❖ కృత్యమునకు సంబంధించి, విద్యార్థులు చేయవలసిన పనుల కొరకు కమిటీలు ఏర్పాటు చేయుట.

**కృత్య విధానము** :
- ❖ వీడ్కోలు కార్యక్రమం చేయడానికి వివిధ కమిటీలు ఏర్పాటుచేయడం.
- ❖ వివిధ కమిటీలలో కొంతమంది విద్యార్థులు, ఒక లీడరు, ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చూసుకోవాలి. ఒక్కొక్క కమిటీకి – ఒక బాధ్యతను అప్పగించడం దాన్ని నిర్వహించేలా చూడడం.

**కమిటీలు చేయవలసిన పనులు**

1. ఆహ్వాన కమిటీ – ముఖ్య అతిథిని నిర్ణయించడం, ఆహ్వానపత్రిక తయారుచేయడం, అతిథిని ఆహ్వానించడానికి, వీడ్కోలు పలకడానికి ఏర్పాటు చేయడం.
2. ఆర్థిక కమిటీ – కార్యక్రమానికి కావలసిన ఆర్థిక అవసరాలను సమగూర్చుకోవడం, జమాఖర్చుల నిర్వహణ
3. వేదిక కమిటీ – వేదిక స్థలాన్ని నిర్ణయించడం, వేదిక ఏర్పాటు, అలంకరణ.
4. సాంస్కృతిక కమిటీ – సాంస్కృతిక కార్యక్రమాలను, ఉపన్యాసాలను సిద్ధంచేయడం.
5. కొనుగోలు కమిటీ – వీడ్కోలు కార్యక్రమం వంటకాల కోసం వండే వస్తువులు అలంకరణ, మరియు ఇతర అవసరాలకు కావలసిన వస్తువులను కొనుగోలు చేయడం. వడ్డించుటకు, వేదికకు కావలసిన వస్తువులను అద్దెకు తీసుకోవడం.
6. మెనూ/భోజనకమిటీ – నిర్ణయించిన 'మెనూ' ప్రకారము వంటకాలను తయారుచేయడం.
7. సేవా/వడ్డించు కమిటీ (Serving Committee) – అతిథి/ప్రధానోపాధ్యాయులకు, విద్యార్థులు, ఉపాధ్యాయులకు భోజన ఏర్పాట్లు, నీటివసతి మొదలైనవి.

8. Anchoring-/Compering Committee – కార్యక్రమాన్ని మొదటినుండి చివరివరకు కొనసాగించేలా నిర్వహణ బాధ్యత.

9. క్రమశిక్షనా కమిటి, సమావేశ సమయంలో విద్యార్థులు క్రమశిక్షణను పాటింపజేయడంలో బాధ్యత వహిస్తారు.

- ప్రతి కమిటీ, దానికి కేటాయించిన బాధ్యతను నిర్వహించడం. వీడ్కోలు కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరిగేలా చూడడం.
- సామూహిక భోజన కార్యక్రమం తరువాత వాడిన సామాగ్రిని శుభ్రపరుచు కోవడం, యథాస్థానంలో ఉంచడం, భద్రపరుచుకోవడం, అద్దె సామాను తిరిగి ఇచ్చేయడం చాలా ముఖ్యం.
- కార్యక్రమంలోని లోటుపాట్లను, కారణాలను తరువాతిరోజు చర్చించడం, భవిష్యత్తులో సరిదిద్దుకోవడం. కార్యక్రమముపై నివేదిక రాయించడం.

**ఆలోచింపచేసే ప్రశ్నలు** :

1. అతిథులను ఏవిధంగా ఆహ్వానించాలి ?
2. ఎలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి ?
3. సామూహిక భోజన కార్యక్రమం తరువాత వండగా మిగిలిన వంటకాలను ఏంచేస్తారు?
4. వడ్డించే సమయంలో విద్యార్థులకు ఏఏ సూచనలివ్వాలి ?

**అదనపు కృత్యాలు** :

1. వన మహోత్సవం జరుపుకోవడం.
2. భోజన సమయంలో పాటించవలసిన సూచనలను పాఠశాలలో ప్రదర్శించడం.
3. వివాహాది శుభకార్యాలలో ఆహారపదార్థాలు ఎంతమేరకు వృధా అవుతున్నాయో లెక్కగట్టిండి. వృధాను నివారించడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో చర్చించండి.

# ఆరోగ్య విద్య

| | | |
|---|---|---|
| **ఉపఅంశము** | : | ప్రాథమిక నర్సింగ్ సేవలు, రక్త మరియు అవయవ దాన ప్రచారం. |
| **కృత్యము** | : | ✤ ప్రాథమిక, నర్సింగ్ మెళకువలు ప్రదర్శన – అమలు. |
| **ఆశించే ఫలితము** | : | ✤ విజయగాథల ద్వారా అవయవ మరియు రక్తనాదముపై అవగాహన కల్పించుట. వాటిపై ప్రచార కార్యక్రమాలు నిర్వహించుట.<br>✤ అవసరమైనపుడు నర్సింగ్ సేవలను వినియోగిస్తారు.<br>✤ ప్రాణాలను కాపాడడంలో అవయవ మరియు రక్తదాన ప్రాధాన్యతను గుర్తిస్తారు. |
| **ఉపాధ్యాయునికి సూచనలు** | : | ◆ గ్రామంలో జరిగే NGOs, 104 కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొని సహకరించేలా ప్రోత్సహించాలి.<br>◆ APSHEP వారు అందించిన Medical Kit ను A.N.M. ద్వారా Tablets, గాయాల మందులు సేకరించి ప్రాథమిక నర్సింగ్‌సేవలు చేసేలా పైతరగతి విద్యార్థులను ప్రోత్సహించాలి.<br>◆ గ్రామస్థులకు, ఇరుగుపొరుగువారికి గాయాలైతే వాటిని శుభ్రపరచడం, మందు పూయడం, కట్టుకట్టేలా ప్రోత్సహించాలి. |
| **విధానము** | : | ✤ ప్రతి తరగతిలో "ఆరోగ్య కమిటి" కి ప్రాథమిక నర్సింగ్ సేవలపై NGOs, 104 సిబ్బంది నిర్వహించే "ఆరోగ్య కార్యక్రమాలు" ల్లో స్వచ్ఛందంగా పాల్గొనుట, సహకరించుట మరియు మెళకువలను తమ పాఠశాలకు వచ్చే A.N.M. ద్వారా తర్ఫీదు ఇప్పించుట. Health Register నిర్వహించేలా ఉపాధ్యాయుడు సహకరించాలి. |
| **ఆలోచింపచేసే ప్రశ్నలు** | : | 1. 104 సిబ్బంది, NGOs నిర్వహించే ఆరోగ్య కార్యక్రమాల్లో నీవు ఏఏ అంశాల్లో సహకరించగలవు?<br>2. రక్తదాన శిబిరంలో విద్యార్థులు తమ పాత్ర ఎలా నిర్వహించాలి?<br>3. ఈ కార్యక్రమాల్లో ఇతర విద్యార్థులు పాల్గొనేలా ఎలా చేయగలవు?<br>4. తోటి విద్యార్థులకు, పాఠశాల ఇరుగు-పొరుగుకు, గ్రామస్థులకు చిన్న చిన్న గాయాలకు కట్టుకట్టడంలో నీ అనుభూతి వర్ణించుము? |
| **అదనపు కృత్యములు** | : | 1. క్రింది తరగతి విద్యార్థులకు నర్సింగ్ మెళకువలు నేర్పించాలి.<br>2. ఇరుగు-పొరుగువారు, తోటి విద్యార్థులు ఆరోగ్య కార్యక్రమాలు, రక్తదాన శిబిరాల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలి.<br>3. నీటిలో మునిగినవారికి, కాలిన గాయాలతో ఉన్నవారికి ప్రథమచికిత్స చేయడము.<br>4. రక్తదానము మరియు ఇతర అవయవదానములకు సంబంధించిన కరపత్రములను సేకరించి ప్రజలలో అవగాహన కల్పించుట. |

# జనాభా విద్య

**ఉపఅంశము** : జనాభా – అక్షరాస్యత

**కృత్యము** : గ్రామంలో / బస్తీలో / కాలనీలో గల బడికి వెళ్ళని పిల్లల, బడి మానివేసిన పిల్లల సమాచారాన్ని సేకరించడం, కారణాలను తెలుసుకోవడం. మరియు నివేదిక రూపొందించడం.

**ఆశించిన ఫలితము** : బడికి వెళ్లని, బడిమానివేసిన పిల్లలను వారిని చదువుకునేలా ప్రోత్సహించడం.

**ఉపాధ్యాయునికి సూచనలు** :

- ◆ చర్చ, సర్వే ద్వారా కృత్యాన్ని పూర్తిచేయాలి.
- ◆ బడికి వెళ్ళని, బడిమాని వేసిన పిల్లల గురించి సేకరించ వలసిన సమాచారంపై విద్యార్థులతో చర్చించడం.
- ◆ సేకరించవలసిన సమాచారం పై ప్రశ్నావళిని విద్యార్థులతో తయారుచేయించడం
- ◆ విద్యార్థులను జట్లుగా విభజించి వీధుల వారీగా సర్వే చేయవలసిన బాధ్యతను అప్పగించడం.
- ◆ సర్వేసమయంలో పాటించవలసిన నియమాలు/ జాగ్రత్తలు/ సూచనలు తెలియజేయడం.

**ఆలోచింపచేసే ప్రశ్నలు** :

1. చదువుకోక పోవడం, చదువు మాని వేయడం వలన వచ్చే సమస్యలేమిటి ?
2. పిల్లలు బడిమానివేయడానికి గల కారణాలేమి? వాటిని ఎలా పరిష్కరించాలి?

**కృత్య విధానం** :

- ✤ విద్యార్థులను జట్లుగా తమకు కేటాయించిన వీధులలో సర్వేజేయడం.
- ✤ ప్రశ్నావళి ప్రకారం, బడికి వెళ్ళని, బడి మానివేసిన పిల్లలను వారి పెద్దలను కలిసి కావలసిన సమాచారాన్ని, కారణాలను సేకరించడం.
- ✤ సర్వే ముగిసిన తరువాత, సేకరించిన పూర్తి సమాచారాన్ని విశ్లేషించడం.
- ✤ పిల్లలు బడికి వెళ్ళకపోవడానికి, బడి మాని వేయడానికి గల కారణాలను తరగతిలో చర్చించడం. పరిష్కార మార్గాలను అన్వేషించడం.
- ✤ పిల్లలకు వారి తరగతిలో, పెద్దలతో చర్చించిన పరిష్కారాలను సూచించడం.

**అదనపు కృత్యములు** :

1. బడి మానివేసిన/బడికి వెళ్ళని విద్యార్థులను గుర్తించి గ్రామసభలో చర్చించడం.
2. పాఠశాల వయస్సు విద్యార్థులను గుర్తించి వారిని పాఠశాలలో చేరేలా చర్యలు చేపట్టడం.
3. అక్షరాస్యతా కార్యక్రమాలను గ్రామంలో నిర్వహించడం.

# సాంస్కృతిక వైవిధ్యము - వినోదం

**ఉపఅంశము** : చేతివృత్తులు

**కృత్యము** : చేతివృత్తుల కళాకారులు తయారుచేసిన వస్తువులను సేకరించడం, తయారుచేయడం, ప్రదర్శించడం.

**ఆశించిన ఫలితము** : చేతివృత్తులపట్ల గౌరవం కలిగి ఉంటారు, చేతివృత్తి ఉత్పత్తులను ప్రోత్సహిస్తారు.

: వస్తువుల తయారీలో ప్రత్యేక నైపుణ్యాలను పొందుతారు.

: సాంస్కృతిక వైవిధ్యాన్ని అభినందిస్తారు.

**ఉపాధ్యాయునికి సూచనలు** :

- ✤ సందర్శన, తయారీ, ప్రదర్శనల ద్వారా కృత్యాన్ని పూర్తిచేయాలి.
- ✤ గ్రామం / బస్తీ / వీధిలో గల చేతివృత్తి కళాకారులను గుర్తించడం, వారిని సంప్రదించడం,వారు తయారుచేసే వస్తువులను గురించి తెలుసుకోవడం.
- ✤ విద్యార్థులను చేతి వృత్తికళాకారుల వద్దకు తీసుకొని వెళ్ళడం, వారి నైపుణ్యాలను, తయారు చేసిన వస్తువులను పరిశీలింపచేయడం.
- ✤ వస్తువుల తయారీకి కావలసిన సామాగ్రిని సమకూర్చుకోవడం.

**ఆలోచింపచేసే ప్రశ్నలు** :

1. జనుపనార, కొబ్బరినార, బంకమట్టి మొదలైన పదార్థాలతో ఏమేమి వస్తువులు తయారు చేయవచ్చును ?
2. మీకు తెలిసిన చేతివృత్తులు ఏమి? వారు ఎలాంటి ముడిపదార్థాలు వాడతారు? వారి ఉత్పత్తులకు మార్కెట్టు అవకాశాలేమి?
3. వివిధ వస్తువుల తయారీలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి ?
4. మీ ప్రాంతాలలో చేతివృత్తులు క్రమంగా అంతరించిపోతున్నాయా? లేదా? కారణాలేంటి? వాటి పునరుద్ధరణ ఎలా?

**కృత్య విధానం** :

- ◆ చేతి వృత్తి కళాకారుల సహాయంతో విద్యార్థులతో కొబ్బరి, జనుపనార మొదలైన పదార్థాలతో వివిధ రకాల వస్తువులను తయారు చేయించడం.
- ◆ ఈతచాపలు చేయడం, వెదురుతో వెదురుబుట్టల అల్లిక మున్నగునవి నేర్పించడం.
- ◆ తయారు చేసిన చేతివృత్తుల వస్తువులతో ప్రదర్శనను ఏర్పాటుచేయడం.

**అదనపు కృత్యములు** : వృధాగాను, వ్యర్థంగాను ఏదీ ఉండదని, పనికిరాని వస్తువులతో సృజనాత్మక వస్తువులను తయారుచేయించడం.

# సామాజిక అంశాలపై అవగాహన - స్పందన

**ఉపఅంశము** : పాఠశాల స్థాయిలో సేవాభావాన్ని పెంపొందించడం

**కృత్యము** : పాఠశాలలో విరాళాల ద్వారా సహాయ కార్యక్రమాలు చేపట్టడం.

**ఆశించిన ఫలితము** :
- ✤ సేవాభావాన్ని పెంపొందించుకుంటారు.
- ✤ సేవ చేయడం ద్వారా ఆనందాన్ని పొందుతారు.
- ✤ చర్చ, కార్యక్రమ నిర్వహణ ద్వార కృత్యాన్ని చేయాలి.

**ఉపాధ్యాయునికి సూచనలు** :
- ◆ తరగతిగదిలో వివిధ సేవాకార్యాక్రమాలపై చర్చ చేపట్టడం.
- ◆ 'సేవాభావం' అనే విలువ యొక్క ప్రాముఖ్యతను తెలియచెప్పడం.
- ◆ విరాళాలను సేకరించే విధానంపై చర్చించడం.
- ◆ సేవాకార్యక్రమం యొక్క ప్రణాళికను, చర్చించడం.
- ◆ పాఠశాలలోని పేద విద్యార్థులకు నోటుపుస్తకాల స్టేషనరీ దుస్తుల పంపిణీచేయడం. స్వచ్ఛందంగా సేవ చేసే డాక్టర్లతో ఆరోగ్యపరీక్షా శిబిరాల ఏర్పాటు, వేసవిలో చలివేంద్రం ఏర్పాటు, చదువులో వెనుకబడిన విద్యార్థులకు రెమీడియల్ తరగతుల నిర్వహణ, వృద్ధాశ్రమాలకు, అనాధాశ్రమాలకు దుస్తులు, ఆహారపదార్థాల పంపిణీ మొదలైనవి.

**ఆలోచింపచేసే ప్రశ్నలు** :
1. విరాళాలను ఎవరి నుండి సేకరించాలి ?
2. విరాళాలు నిరుపయోగం కాకుండా / వాటి లోటు ఏర్పడకుండా సేవాకార్యక్రమాలను ఏవిథంగా నిర్వహించాలి ?
3. సేవాకార్యక్రమాల నిర్వహణలో వేటికి ప్రాధాన్యత ఇవ్వాలి? ఎందుకు?

**కృత్య విధానం** :
- ❖ విరాళాలు సేకరించడం, దాని ప్రకారం సేవాకార్యక్రమాన్ని ఎంచుకోవడం.
- ❖ సేవా కార్యక్రమం యొక్క ప్రణాళికను సిద్ధం చేసుకోవడం.
- ❖ విద్యార్థులు బాధ్యతలను పంచుకోవడం.
- ❖ చేయవలసిన సేవ/సహాయాన్ని లేదా అందించవలసిన వస్తువును నిర్ణయించడం.
- ❖ సేవా కార్యక్రమాన్ని అమలుపరచడం.
- ❖ విరాళాలను సద్వినియోగపరచడం.

**అదనపు కృత్యము** : సమాజంలో ఇతర స్వచ్ఛంద సంస్థలవారు చేపట్టే సేవా కార్యక్రమాల ద్వారా సేవలను అందించడం.

# సమాచారము - డాక్యుమెంటేషన్

**ఉపఅంశము** : డాక్యుమెంటేషన్

**కృత్యము** : వివిధ అంశాలపై నివేదికలను తయారుచేయడం మరియు ప్రదర్శించడం.

**ఆశించిన ఫలితము** :
- ✤ నివేదికలను తయారు చేయడంలో మెలకువలను తెలుసుకుంటారు.
- ✤ డాక్యుమెంటేషన్‌లలో గల వైవిధ్యాలను తెలుసుకుంటారు.

**ఉపాధ్యాయునికి సూచనలు** :
- ◆ చర్చ, ప్రదర్శన ద్వార కృత్యాన్ని చేపట్టాలి.
- ◆ విద్యార్థులకు, నివేదిక రూపొందించడంలో ఉండాల్సిన అంశాల పట్ల అవగాహన కలిగించడం.
- ◆ రూపొందించబడ్డ వివిధ రకాల నివేదికలను ప్రదర్శించడం. విద్యార్థులు వాటిని పరిశీలించేలా, చదివేలా చేయడం.
- ◆ ఏఏ కార్యక్రమాలపై నివేదికలు తయారు చేయ వచ్చునో తెలియచేయాలి. నివేదికలకు తుదిమెరుగులు దిద్దడంపై చర్చించడం.

**ఆలోచింపచేసే ప్రశ్నలు** :
1. డాక్యుమెంటేషన్ లోగల వైవిధ్యం ఏమిటి? ఎన్నిరకాలుగా చేయవచ్చును ?
2. డాక్యుమెంటేషన్ ఏఏ అంశాల గురించి చేయవచ్చును ?
3. డాక్యుమెంటేషన్‌లో పొందుపరిచే వివిధ అంశాలు ఏమి?
4. డాక్యుమెంటేషన్‌ను ఆకర్షణీయంగా ఎలా తయారుచేయవచ్చు?

**కృత్య విధానం** :
- ❖ తరగతిలోని విద్యార్థులను జట్లుగా చేయాలి
- ❖ ప్రతి జట్టుకు ఒక కార్యక్రమంపై నివేదిక తయారు చేసే బాధ్యతను అప్పగించాలి.
- ❖ SMC సమావేశం, ఉపాధ్యాయుల పదవీ విరమణ, ఆహ్వాన సభలు, వార్షికోత్సవం, పాఠశాల – పుట్టు పూర్వోత్తరాలు, గ్రామంలోని వృత్తికళాకారులు మొదలైన అంశాలపై నివేదికలు తయారు చేయించడం.
- ❖ నివేదిక తయారీకి కావలసిన సమాచారాన్ని సేకరింప చేయడం. దానిని క్రోడీకరించి నివేదికలు తయారుచేయించడం.
- ❖ నివేదికలు, ఫోటోలు, పేపర్‌క్లిప్పింగ్స్ వినియోగించే విధానాలపై అవగాహన కల్గించాలి.

**అదనపు కృత్యాలు** : జాతీయ పండుగలు, క్షేత్ర పర్యటనలకు సంబంధించిన సమాచారంతో Video documentation నివేదిక రూపొందిచడం.

వివిధ అంశాలపై డాక్యుమెంటేషన్ – ప్రకృతి వైపరీత్యాలపై, ఎన్నికలపై, రైతుల సమస్యలపై, ఆక్సిడెంట్లపై, వివిధ రకాల ఆరోగ్యసమస్యలపై, గ్రామాలలో మూఢనమ్మకాలపై, ఆహార కల్తీలపై, మహిళలపై జరిగే దాడులపై, వృద్ధుల సమస్యలు మొదలైనవి.

# వస్తువులు - నమూనాల తయారీ

**ఉపఅంశము** : వ్యాజిలిన్ తయారీ

**కృత్యము** : వ్యాజిలిన్‌లు తయారుచేయడం.

**ఆశించిన ఫలితము** : వ్యాజిలిన్ తయారుచేయుటకు కావల్సిన పదార్థాలను గురించి తెలుసుకుంటారు, మరియు దానిని తయారుచేయగల్గుతారు.

**ఉపాధ్యాయునికి సూచనలు** :
- ✤ చర్చ చేయడం ద్వారా కృత్యాన్ని చేపట్టడం.
- ✤ వ్యాజలిన్ తయారీ విధానంపై విద్యార్థులతో చర్చించడం.
- ✤ వ్యాజలిన్ తయారీలోని అంశాలను చార్టుపై వ్రాసి ప్రదర్శించడం.
- ✤ వ్యాజలిన్ తయారీకి కావల్సిన సామగ్రిని సమకూర్చుకోవడం.

**ఆలోచింపచేసే ప్రశ్నలు** : వ్యాజలిన్ మనమే తయారు చేసుకోవడం వలన ఉన్న లాభాలేమిటి ?

**కృత్య విధానం** : **'వ్యాజ్‌లిన్' తయారీ**

**కావల్సిన పదార్థాలు :** పెట్రోలియం జెల్లి $^1/_4$ కిలో, వంటలలో ఉపయోగించే కలరు పావు టీ స్పూన్, సెంట్ పదిచుక్కలు, ప్యారాఫిన్ మైనం ఒక టీ స్పూన్, స్టౌ.

ముందుగా ఒక గిన్నెలో పెట్రోలియం జెల్లీని తీసుకొని స్టౌపై పెట్టి క్రమంగా వేడిచేయాలి. అది నీళ్ళ మాదిరిగా మారిన తరువాత గిన్నెలో ప్యారఫిన్ మైనం వేసి కలపాలి. కరిగిన తరువాత అందులో రంగువేయాలి. ఆతరువాత సెంట్ వేయాలి. ఆ తరువాత అన్ని చిన్న డబ్బాలలోగానీ, సీసాలలోగాని ద్రవాన్ని పోయండి. నీటిని గాలి, వెలుతురు బాగా ప్రసరించే ప్రదేశంలో 6 గం॥ల పాటు ఉంచినచో వ్యాజ్‌లిన్ తయారవుతుంది.

**అదనపు కృత్యాలు** :
1. సబ్బులు, క్యాండిల్స్ తయారుచేయడం.
2. క్లీనింగ్ పౌడర్ తయారుచేయడం.

# గృహ యాజమాన్యం

| | | |
|---|---|---|
| **ఉపఅంశము** | : | గృహోపకరణాలు, మరమ్మత్తు |
| **కృత్యము** | : | ఇంట్లో వాడే ఉపకరణాలను, మరమ్మత్తు చేయడం. పనిచేయకపోవడానికి గల కారణాలు తెలుసుకోవడం. |
| **ఆశించిన ఫలితము** | : | పనిచేయని ఉపకరణాలను గుర్తించగల్గుతారు, మరమ్మత్తులు చేయగల్గుతారు. |
| **ఉపాధ్యాయునికి సూచనలు** | : | ✤ చర్చ మరియు ప్రదర్శన ద్వారా కృత్యాన్ని చేయాలి.<br>✤ సాధారణంగా ఇంట్లో వాడే ఉపకరణాలు పట్ల అవగాహన కలిగించాలి.<br>✤ ఇంట్లో వాడే ఉపకరణాలను ప్రదర్శించి, వాటి ఉపయోగము పనిచేసే విధానాలను చర్చించాలి.<br>✤ ఆ ఉపకరణాల పనితీరులో సాధారణంగా వచ్చే లోపాల మరియు ఆలోపాలను సరిచేసే పద్ధతులపై విద్యార్థులకు అవగాహన కల్గించాలి.<br>✤ గృహోపకరణాలలోని లోపాలను సరి చేసే వారిని సంప్రదించాలి. |
| **ఆలోచింపచేసే ప్రశ్నలు** | : | 1. ఉపకరణాలలో వచ్చే లోపాలను ఎందుకు వెంటనే సరిచేయాలి ?<br>2. లోపభూయిష్టమైన ఉపకరణాలను వాడితే ఏం జరుగుతుంది ? |
| **కృత్య విధానం** | : | ◆ గృహోపకరణాలలోని లోపాలను సరిచేసే వారిని పాఠశాలకు ఆహ్వానించడం.<br>◆ ఫ్యాను, గ్యాస్ స్టవ్, ఫ్యూజ్ మొదలగు వాటి పనితీరులో వచ్చే లోపాలను చూపించడం.<br>◆ ఆయా ఉపకరణాలలో వచ్చే లోపాలను సరిచేసే విధానాలను ప్రదర్శింపచేయడం.<br>◆ విద్యార్థులచే ఉపకరణాల రిపేరు చేయించడం. |
| **అదనపు కృత్యాలు** | : | 1. పాఠశాలలోని గృహోపకరణాలను – రిపేరు చేయడం పై ప్రదర్శనను ఏర్పాటు చేయడం.<br>2. ఉపకరణాల రిపేరులో పాటించవలసిన జాగ్రత్తల జాబితాను ప్రదర్శించడం.<br>3. స్థానికంగా ఉండే టెక్నీషియన్‌లను పిలిపించి విద్యార్థులకు తగు మెళకువలను నేర్పించడం. |

# వినియోగదారులు - విజ్ఞానము

| | | |
|---|---|---|
| **ఉపఅంశము** | : | వినియోగదారుల విజ్ఞానము – సమాజ చైతన్యము |
| **కృత్యము** | : | పరిసర ప్రాంతంలో వినియోగదారుల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారాలపై అవగాహన కల్గించడం. |
| **ఆశించిన ఫలితము** | : | ❖ వినియోగదారుల సమస్యలకు పరిష్కారాలను తెలుసుకుంటారు.<br>❖ ప్రజలను చైతన్యవంతం చేస్తారు. |
| **ఉపాధ్యాయునికి సూచనలు** | : | ◆ చర్చ, సర్వే, సందర్శన ద్వార కృత్యం చేయాలి.<br>◆ అమ్మకపుదార్లు, వినియోగదారులు, వినియోగదారుల హక్కుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్గించాలి.<br>◆ పరిసర ప్రాతంలో వినియోగదారుల సమస్యలను తెలుసుకోడానికి సర్వే నిర్వహించే తేదీని, సమయాన్ని నిర్ణయించాలి.<br>◆ సర్వే చేయడానికి విద్యార్థులను జట్లుగా విభజించాలి. |
| **ఆలోచింపచేసే ప్రశ్నలు** | : | 1. వస్తువును కొనుగోలు చేసినపుడు, ఏ రకంగా మోసపోయినా మౌనం వహించాలా? ఎవరికి పిర్యాదు చేయాలి?<br>2. వినియోగదారుల సమస్యలు గురించి ఎవరికి ఎలా ఫిర్యాదు చేయాలి? |
| **కృత్య విధానం** | : | ❖ విద్యార్థులు జట్లుగా, పరిసర ప్రాంతంలోని వినియోగదారులతో మాట్లాడడం.<br>❖ వస్తువుల కొనుగోలు, వారు ఎదుర్కుంటున్న సమస్యలను అడిగి తెలుసుకోవడం, వాటిని నమోదుచేయడం.<br>❖ వినియోగదారులనుండి సమస్యల గురించి సేకరించిన సమాచారాన్ని తరగతి గదిలో చర్చించడం.<br>❖ వారి సమస్యలను ఉపాధ్యాయుని సహాయంతో దగ్గరలో గల వినియోగదారుల ఫోరంకు ఫిర్యాదు చేయడం. సమస్యలకు పరిష్కారాలను వినియోగ దారులకు సూచించడం. |
| **అదనపు కృత్యాలు** | : | 1. వినియోగదారుల – ఫోరం గురించి, వారికి పిర్యాదు చేయడం పట్ల పరిసర ప్రాంత వినియోగదారులకు అవగాహన కల్పించడం.<br>2. వినియోగదారుల ఫోరంనుండి కార్యకర్తలను పాఠశాలలకు ఆహ్వానించి వారిచే వినియోగదారుల హక్కులచే మాట్లాడించడం. |

# పర్యావరణ విద్య

**ఉపఅంశము** : కాలుష్యము

**కృత్యము** :
- ✤ పరిసర ప్రాంతంలో జరుగుతున్న కాలుష్యాన్ని గుర్తించడం (వాయు/నేల/జల)
- ✤ కాలుష్యానికి గల కారణాలను తెలుసుకోవడం
- ✤ నివారణ చర్యలు చేపట్టడం

**ఆశించిన ఫలితము** :
- ❖ పరిసర ప్రాంతంలో జరిగే వివిధ రకాల కాలుష్యాలను పరిశీలిస్తారు, వాటికి గల కారణాలు తెలుసుకుంటారు.
- ❖ కాలుష్యాన్ని నివారించే ప్రయత్నం చేస్తారు.

**ఉపాధ్యాయునికి సూచనలు** :
- ◆ కాలుష్యము, రకాలు, కాలుష్య పదార్థాలు/కలుషితాలను గురించి తరగతిలో చర్చించడం.
- ◆ కాలుష్యములోని రకాలు – వాటిని కలుషితం చేసే పదార్థాల జాబితాను తయారు చేయించడం.
- ◆ కాలుష్య నివారణకు చేపట్టే చర్యల గురించి విద్యార్థులతో చర్చించి, చార్టుపై ప్రదర్శించడం.
- ◆ పరిసర ప్రాంతాన్ని సందర్శించడానికి, పరిశీలించడానికి ప్రణాళిక తయారుచేయడానికి ఆలోచింపచేసే ప్రశ్నలు అడగాలి.

**ఆలోచింపచేసే ప్రశ్నలు** :
1. కలుషితాలు పూర్తిగా తొలగించలేని పక్షంలో ఏం చేయాలి?
2. కాలుష్య నివారణ చర్యలలో ఆ ప్రాంత ప్రజలు పాల్గొనేలా చేయడం వలన ప్రయోజనమేమిటి?
3. కాలుష్య నివారణలో విద్యార్థులుగా మీ పాత్ర ఏమిటి?

**కృత్య విధానం** :
- ✦ ప్రణాళిక ప్రకారం, పరిసర ప్రాంతాలను సందర్శించడం.
- ✦ నీటివనరులను, నేలలను పరిశీలించడం.
- ✦ గాలి స్వభావాన్ని గుర్తించడం.
- ✦ కలుషితమైన వనరును గుర్తించి, కలుషితాలను కనుగొని జాబితా వ్రాయడం.
- ✦ కలుషితాలు చేరడానికి, గల కారణాలను వాటి మూలాలను గుర్తించడం.
- ✦ ఆ ప్రాంత ప్రజలతో చర్చించడం.
- ✦ కలుషితాలను తగ్గించడానికి, కాలుష్యాన్ని నివారించడానికి అనువైన చర్యలను ప్రజలకు సూచించడం.
- ✦ ప్రజల సహాయంతో కాలుష్య నివారణ చర్యలను చేపట్టడం.

**అదనపు కృత్యాలు** :
1. కాలుష్య నివారణలో విద్యార్థులుగా మీ పాత్ర ఏమిటి?
2. కాలుష్యము – నివారణపై గ్రామ ప్రజలలో అవగాహనను/చైతన్యాన్ని పెంచే కార్యక్రమాలు చేపట్టడం.

# 10వ తరగతి

## పౌష్టికాహారము

**ఉపఅంశము** : సంప్రదాయ, ఆధునిక వంటపాత్రలు, పరికరాలు మరియు పనిముట్లు.

**కృత్యము** : వివిధ సంప్రదాయ, ఆధునిక వంటపాత్రలు, పరికరాలు, పనిముట్లను ఉపయోగించే విధానం గురించి తెలుసుకోవడం, ఉపయోగించడం.

**ఆశించే ఫలితము** :
- ✤ వివిధ వంటపాత్రలు, పరికరాలు, పనిముట్లను గురించి తెలుసుకుంటారు వాటిని ఉపయోగించే విధానము తెలుసుకుంటారు.
- ✤ ఇంధన పొదుపు, ఆహార పోషక విలువలు నశించకుండా ఉండడంలో వివిధ వంటపాత్రలు ప్రాముఖ్యతను గుర్తిస్తారు.

**ఉపాధ్యాయునికి సూచనలు** :
1. ప్రదర్శన, చర్చ ద్వారా కృత్యమును చేపట్టాలి.
2. విద్యార్థులనుండి – సంప్రదాయ, ఆధునిక వంటపాత్రలు/పరికరాలు, పనిముట్లను సేకరించడం.
3. విద్యార్థులు సేకరించలేని, వారికి అందుబాటులోలేని వంటపాత్రలను – పనిముట్లను ఉపాధ్యాయుడు సమకూర్చుకోవాలి.

**ఆలోచింపచేసే ప్రశ్నలు** :
1. వివిధ వంటపాత్రలను వాడడంలో తీసుకోవలసిన జాగ్రత్తలు ఏమిటి వాటిని ఏవిధంగా భద్రపరుచుకోవాలి ?
2. ఇంధనాన్ని పొదుపు చేయడానికి పోషక విలువలు నశించకుండా ఉండడానికి, వంట పాత్రలను ఏవిధంగా వాడాలి?
3. గతంలో వాడే వంటపాత్రలు మరియు ప్రస్తుతం వాడే వంటపాత్రలలో గల పోలికలు, భేదాలు ఏమిటి?

**కృత్య విధానము** :
- ❖ సేకరించబడిన వంటపాత్రలను, పరికరాలను, పనిముట్లను ప్రదర్శించడం.
- ❖ వివిధ రకాల వంటపాత్రలను, పనిముట్లను ఉపయోగించి చూపడం.
- ❖ వంటపాత్రలు, పరికరాలు, పనిముట్ల పేర్లు, ఉపయోగాలు/ఉపయోగించే విధానాలుపై, తీసుకోవలసిన జాగ్రత్తలపై చర్చించడం.

**అదనపు కృత్యాలు** :
1. 'మాడ్యులార్ కిచెన్' (Modular kichan) కు సంబంధించిన వివరాలను సేకరించి ప్రదర్శించడం.
2. వంటగదిలో వాడే వస్తువులను వివిధ ప్రాంతాలలో, వేరు వేరు పేర్లతో పిలుస్తారు. ఆ పేర్ల జాబితాను తయారు చేసి ప్రదర్శించండి.

# ఆరోగ్య విద్య

| | | |
|---|---|---|
| **ఉపఅంశము** | : | బాడీమాస్ ఇ ండెక్స్ (B.M.I.) లెక్కింపు |
| **కృత్యము** | : | బి.యం.ఐ ను లెక్కించడం మరియు విశ్లేషణ సూచనలివ్వడం. |
| **ఆశించే ఫలితము** | : | బరువుకు ఎత్తుకు గల సంబంధాన్ని గుర్తిస్తారు. బి.యం.ఐ తో విద్యార్థుల ఆరోగ్యాన్ని అంచనా వేస్తారు. |
| **ఉపాధ్యాయునికి సూచనలు** | : | ◆ బి.యం.ఐ అంటే ఏమిటి, దానిని ఏవిదంగా లెక్కించాలో విద్యార్థులతో చర్చించడం.<br>◆ ఎత్తును, బరువును కొలవడాన్ని ప్రదర్శించడం.<br>◆ బి.యం.ఐను లెక్కించి దాన్ని బట్టి ఆరోగ్యస్థాయిని నిర్ణయించే విధానాన్ని చార్టులో వ్రాసి ప్రదర్శించడం. |
| **ఆలోచింపచేసే ప్రశ్నలు** | : | ✤ బి.యం.ఐని ఏవిధంగా సాధారణ స్థాయిలో ఉండేలా చూసుకోవాలి, సాధారణ స్థాయిలో కంటే ఎక్కువగాని, తక్కువగాని ఉంటే ఏం చేయాలి. వంటి ఆలోచింపచేసే ప్రశ్నలను సంధార్భనుసారంగా విద్యార్థులను అడగాలి. |
| **కృత్య విధానము** | : | ❖ తరగతిలోని విద్యార్థులందరి ఎత్తులను కొలిపించడం, నమోదు చేయడం.<br>❖ విద్యార్థులందరి బరువులను కొలిపించడం, నమోదు చేయడం.<br>❖ ప్రతి విద్యార్థి తన యొక్క ఎత్తు, బరువును నమోదు చేసి బి.ఎం.ఐ ను లెక్కించడం.<br>❖ లెక్కించిన బి.యం.ఐ ప్రకారం, ప్రతి విద్యార్థి తన ఆరోగ్యస్థాయిని తెలుసుకోవడం.<br>❖ విద్యార్థుల ఎత్తులు, బరువులు, బి.యం.ఐ ఆరోగ్యస్థాయిని చూపు పట్టికను తయారు చేసి తరగతి గదిలో ప్రదర్శించడం.<br>❖ బి.యం.ఐ విలువ ఆరోగ్యస్థాయిని బట్టి, విద్యార్థులు తగిన జాగ్రత్తలు తీసుకునేలా ఉపాధ్యాయుడు ప్రోత్సహించడం. |
| **అదనపు కృత్యాలు** | : | 1. ఇతర తరగతి విద్యార్థుల యొక్క బి.యం.ఐను లెక్కించడం, ప్రదర్శించడం.<br>2. పాఠశాలలోని విద్యార్థులందరికి ప్రార్ధనా సమయంలో బి.యం.ఐ పట్ల అవగాహన కల్గించడం.<br>3. బరువు ఎక్కువ ఉన్నవారు ఎదుర్కొనే సమస్యలు ఏమిటి? బరువు తగ్గడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలి? |

# జనాభా విద్య

**ఉపఅంశము** : లింగ వివక్షత

**కృత్యము** : లింగ వివక్షత పట్ల అవగాహన కలిగించడం, లింగ వివక్షతను ప్రదర్శించకపోవడం.

: సమాజ చైతన్య కార్యక్రమాలలో పాల్గొనడం.

**ఆశించిన ఫలితము** : లింగ వివక్షత సరైనది కాదు అని గ్రహిస్తారు. లింగవివక్షతపై ప్రజలను చైతన్య వంతులను చేస్తారు.

**ఉపాధ్యాయునికి సూచనలు** :

- ✤ చర్చద్వారా కృత్యాన్ని చేపట్టాలి.
- ✤ లింగ వివక్షత అంటే ఏమిటో తెలియచేయుట.
- ✤ స్త్రీ, పురుషులు సమానమనే భావనను కల్పించుట.
- ✤ లింగవివక్షత వలన కలిగే పర్యవసనాలను చర్చించడం.
- ✤ కుటుంబంలో, సామాజంలో సమభావన పట్ల అవగాహన కల్పించడం.
- ✤ లింగ వివక్షతపై వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించడానికి తేదీలు నిర్ణయించడం.
- ✤ ప్రజలలో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టడానికి నినాదాలను వ్రాయడం.

**ఆలోచింపచేసే ప్రశ్నలు** :

1. లింగ వివక్షత వలన స్త్రీలు ఎలాంటి మానసిక సంఘర్షణకు గురి అవుతారు ?
2. స్త్రీ-పురుష నిష్పత్తి తేడాలవలన కలిగే అనర్థాలు ఏమిటి?
3. లింగవివక్షతను ఎలా రూపమాపవచ్చు ?

**కృత్య విధానం** :

- ✤ లింగ వివక్షతపై విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించడం.
- ✤ ప్రజలలో అవగాహన కల్పించుటకు నినాదాలతో ర్యాలీలు నిర్వహించడం.

**అదనపు కృత్యములు** :

1. లింగ వివక్షత ప్రదర్శించే సంథర్భాలు, అది ప్రస్ఫుటంగా కనిపించే రంగాలపై నివేదిక రాయమనడం.
2. విద్యార్థులందరూ పాల్గొనేలా చర్చాకార్యక్రమం నిర్వహించి, కుటుంబం నుండే లింగ వివక్షత చూపుతున్నారనే విషయాన్ని వారు గ్రహించేలా చేయడం.
3. లింగ వివక్షతకు సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలు, వార్తా పత్రికలనుండి వివిధ వార్తాంశాలు సేకరించడం, ప్రదర్శించడం.

# సాంస్కృతిక వైవిధ్యము - వినోదం

**ఉపఅంశము** : జానపద కళలు

**కృత్యము** : వివిధ జానపదకళలు రూపాలను గురించి తెలుసుకోవడం, పాఠశాలలో వాటిని ప్రదర్శించడం.

**ఆశించిన ఫలితము** : తమ ప్రాంతంలోని జానపదకళల, రూపాలను తెలుసుకుంటారు. సంస్కృతి పట్ల గౌరవభావాన్ని కలిగి ఉంటారు. దానిని సంరక్షిస్తారు.

**ఉపాధ్యాయునికి సూచనలు** :
- ✤ చర్చ, ప్రదర్శన ద్వారా కృత్యాన్ని చేపట్టాలి.
- ✤ కృత్యమునకు సంబంధించి విద్యార్థులను ప్రశ్నిస్తూ చర్చించాలి.
- ✤ జానపద కళలు / రూపాల గురించి విద్యార్థులతో చర్చించడం. వారితో అవగాహన కల్గించడం.
- ✤ ఒగ్గుకథ, హరికథ, బుర్రకథ, చెక్కభజనలు మొదలైన జానపద కళలలో వాడే సాధనాల గురించి తెలియచేయడం.
- ✤ స్థానికంగా ఉండే కళాకారులను పిలిపించి వారిచే ప్రదర్శనలు ఇప్పించాలి. సంబంధిత అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి.

**ఆలోచింపచేసే ప్రశ్నలు** :
1. ఆనందం-విచారం, కష్టసుఖాల సందర్భంలో అందరిలో కల్గే భావపరంపర, పాట రూపంలో కథారూపంలో చెప్పడంపై చర్చించడం.
2. జానపదులంటే ఎవరు?
3. జానపదకళలంటే ఏమిటి? వాటి ఉపయోగాలేమిటి?

**కృత్య విధానం** :
- ❖ అందుబాటులో ఉన్న చేతివృత్తి కళాకారులను పాఠశాలకు / తరగతి గదికి ఆహ్వానించడం.
- ❖ వారి వారి జానపదకళలను ప్రదర్శింప చేయడం.
- ❖ జానపద కాళాకారుల ప్రదర్శనలను, వారి హావభావ ప్రకటనలను, వారు వాడే సాధనాలు విద్యార్థులనే పరిశీలింపచేయడం.
- ❖ వారు ప్రదర్శించిన కథాంశములు / ఇతివృత్తం పై శ్రద్ధ వహించేలా ప్రోత్సహించడం
- ❖ విద్యార్థులు ఆయా జానపదకళలను ప్రదర్శించే ప్రయత్నం చేయడం.

**అదనపు కృత్యాలు** :
- ◆ వివిధ జానపద కళలు / రూపాలకు సంబంధించిన చిత్ర పటములతో సమాచారంతో నివేదిక తయారు చేయడం.
- ◆ ఏదైనా ఒక జానపద కళారూపంపై పూర్తి నివేదిక రాపించడం. (గ్రూపులవారీగా అంశాలు కేటాయించడం).

# సామాజిక అంశాలపై అవగాహన - స్పందన

**ఉపఅంశము** : సమాచారపు హక్కు (RTI – 2005)

**కృత్యము** :
- ✤ సమాచారపు హక్కును గురించి తెలుసుకోవడం దీని ద్వారా ఏదైనా ప్రభుత్వ / ప్రైవేటు సంస్థ నుండి కావలసిన సమాచారాన్ని పొందడం.
- ✤ RTI కు సంబంధించిన చైతన్య కార్య క్రమాలలో పాల్గొనడం.

**ఆశించిన ఫలితము** : సమాచార హక్కును ఉపయోగించడాన్ని తెలుసుకుంటారు.

**ఉపాధ్యాయునికి సూచనలు** :
- ◆ చర్చ, సందర్శన ద్వారా కర్తవ్యాన్ని పూర్తిచేయాలి.
- ◆ సమాచారపు హక్కుకు సంబంధించిన ముఖ్యమైన అంశాలను చార్టుపై వ్రాసి ప్రదర్శించడం.
- ◆ RTI కి సంబంధించి చైతన్య కార్యక్రమాలు నిర్వహించే వ్యక్తులు, సంస్థల గురించి, వాకబు చేయడం. ఆ కార్యక్రమాలలో పాల్గొనే తేదీలను ఖరారు చేసుకోవడం.
- ◆ RTI కి సంబంధించిన ప్రచార సామాగ్రిని సమకూర్చుకోవడం.

**ఆలోచింపచేసే ప్రశ్నలు** :
1. తరగతిగదిలో సమాచారపు హక్కు (RTI) గురించి సమాచారపు హక్కు అంటే ఏమిటి?
2. దానిని ఎలా వినియోగించుకోవాలి, సమాచారాన్ని ఎలా పొందాలి, ఎవరినుండి పొందవచ్చు ?
3. సమాచారం అందని సమయంలో ఏం చేయాలి ?

**కృత్య విధానం** :
- ❖ సమాచారహక్కుకి సంబంధించిన కరపత్రాలను, వార్తలను విద్యార్థులచే చదివించడం.
- ❖ సమాచారహక్కు ద్వారా సమాచారాన్ని సేకరించాల్సిన ప్రభుత్వ ప్రైవేట్ సంస్థను శాఖను గుర్తించడం, సందర్శించేరోజు, సమయం నిర్ణయించడం.
- ❖ ఆ సంస్థనుండి సమాచారాన్ని పొందడానికి నిర్ణయించబడిన ప్రాథమికాంశాలు పూర్తిచేయడం.
- ❖ ఆ ప్రభుత్వ / ప్రైవేటు సంస్థను సందర్శించి, దరఖాస్తు చేయడం.
- ❖ RTI ద్వారా సమాచారం, పొందిన తరువాత, దాని గురించి తరగతిలో చర్చించడం.
- ❖ సమాచారహక్కు వినియోగంపై పాఠశాల ప్రార్థన సమావేశంలో మాట్లాడడం.
- ❖ RTI సంబంధిత చైతన్య కార్యక్రమాల్లో విద్యార్థులను పాల్గొనేలా చేయడం.

**అదనపు కృత్యము** :
1. సమాచారపు హక్కును వినియోగించుకునేలా ఇతరులకు తోడ్పడం.
2. సమాచారపు హక్కును వినియోగించుకొని, విజయవంతమైన వారి వివరాలను, ఫోటోలను గోడపత్రికపై ప్రదర్శించడం.
3. గ్రామపంచాయితీ లేదా మండలస్థాయి కార్యాలయాలనుండి వారు చేపట్టిన కార్యక్రమాలపై సమాచారముకై దరఖాస్తు చేయుట.

# సమాచారము - డాక్యుమెంటేషన్

**ఉపఅంశము** : తర్జుమా – రిపోర్టింగ్

**కృత్యము** : వివిధ విషయాలను, ఆర్టికల్స్‌ను తర్జుమా చేయడము, రిపోర్టింగ్ చేయడము.

**ఆశించిన ఫలితము** : తర్జుమా మరియు రిపోర్టింగ్ చేయగల్గుతారు.

**ఉపాధ్యాయునికి సూచనలు** :
- ❖ చర్చ, ప్రదర్శనల ద్వార కృత్యాన్ని చేయాలి.
- ❖ విద్యార్థులతో తర్జుమా గురించి చర్చించడం.
- ❖ తర్జుమా చేసిన అంశాలను చదివేలా ప్రోత్సహించడం, వాటిని ప్రదర్శించడం.
- ❖ చిన్న చిన్న అంశాలను తర్జుమా చేసేలా శిక్షణ నివ్వడం.
- ❖ స్థానిక వార్తలు ఎలా రాయాలో మరియు రాసినవాటిని పత్రికలకు పంపే విధానాన్ని చర్చించాలి.

**ఆలోచింపచేసే ప్రశ్నలు** :
1. తర్జుమాలో పాటించవలసిన నియమాలు జాగ్రత్తలు ఏమిటి ?
2. ఏయే అంశాలకు సంబంధించిన వార్తలను, రచనలను వివిధ పత్రికలకు పంపవచ్చు?

**కృత్య విధానం** :
- ❖ చిన్న చిన్న కథలు, సామెతలు, వాక్యాలు మొ॥ వాటితో ఒక భాషనుండి తమకు తెలిసిన ఇంకో భాషలోకి తర్జుమా చేసే అలవాటును పెంపొందించాలి.
- ❖ తమకు తెలిసిన విషయాన్ని ఇంకో భాషలో చెప్పించాలి, రాయించాలి.
- ❖ పాఠ్యాంశములోని కొంత భాగాన్ని (Line / Para) తర్జుమా చేయించాలి.
- ❖ మాతృ బాష నుండి ఇతర భాషలోకి తర్జుమా చేయించాలి.
- ❖ సూక్తులు, పదజాలము, సామెతలు, వాక్యాలు తర్జుమా చేయించడం, చదివించడం.
- ❖ చిన్న కథలు, పాఠ్యపుస్తకంలోని విషయ సంబంధ అంశాలను తర్జుమా చేయించాలి.
- ❖ వార్తా పత్రికలలోని అంశాలను కొన్ని తర్జుమా చేయించడం.
- ❖ స్థానికంగా జరిగే వివిధ కార్యక్రమాలపై మరియు సంఘటనలపై వార్తలు రాయడం.
- ❖ సొంత రచనలు, సేకరించిన అంశాలను (కథలు, వ్యాసాలు) సమీపంలోగల వార్తాపత్రికలకు పంపడం.

**అదనపు కృత్యాలు** :
1. పాఠశాల ప్రార్థన సమయంలో చిన్న చిన్న కథలను తెలుగు, ఇంగ్లీషు, ఉర్దూ, హిందీ మొ॥ ఇతర భాషల్లో చెప్పడం వివరించడం.
2. ఫ్రీలాన్సింగ్ చేస్తున్న వ్యక్తుల – అంశముల వివరములు సేకరించుట మరియు ప్రదర్శించుట.

# వస్తువులు - నమూనాల తయారీ

| | | |
|---|---|---|
| **ఉప అంశం** | : | అప్పడాల తయారీ |
| **కృత్యం పేరు** | : | సగ్గుబియ్యం అప్పడాలు |
| **కావలసిన పదార్థాలు** | : | సగ్గుబియ్యం 1 కప్పు, ఉప్పు తగినంత, జిలకర్ర 50 గ్రా., నీరు 6 కప్పులు, పచ్చిమిర్చి 100 గ్రా. (అన్నింటినీ కలిపి మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి) |
| **చేయువిధానం** | : | ❖ అడుగు మందంగా ఉన్న పాత్రలో ఆరు కప్పులు నీరుపోసి భాగా మరిగించాలి. అందులో ఉప్పు, జిలకర్ర, సగ్గుబియ్యం పచ్చిమిర్చి పేస్ట్ వేసి భాగా ఉడికించాలి.<br>❖ ఆరుబయట ఎండతగిలే స్థలంలో ప్లాస్టిక్ క్లాత్ పరిచి దాని మీద చిన్న గరిటతో ఈ మిశ్రమాన్ని పోయాలి.<br>❖ సాయంత్రానికి భాగ ఎండాక బాగ తిరగేసి మరుసటిరోజు ఎండలో పెట్టాలి.<br>❖ ఇలా 4-5 రోజులు ఎండనివ్వాలి. తరువాత డబ్బాలలో నిల్వచేసుకొవచ్చు. |
| **ఉప అంశం** | : | నువ్వుల పులగం |
| **కృత్యం పేరు** | : | నువ్వుల పులగం తయారీ |
| **కావలసిన పదార్థాలు** | : | బియ్య 1 కిలో, నువ్వులు అరకిలో, పంచదార అరకిలో, మిరియాలు 1 టీస్పూన్, జీడిపప్పు పది, నెయ్యి 100 గ్రా. |
| **చేయువిధానం** | : | ముందుగా నువ్వులను వేయించి పొడికొట్టుకొని పక్కన బెట్టాలి. బియ్యాన్ని శుభ్రంగా కడిగి అన్నం వండుకోవాలి. వేడి వేడి అన్నంలో నువ్వుల పొడిచేసి గరిటతో భాగా కలపాలి. చివర్లో వేయించిన జీడిపప్పు, మరియాలు కూడా పంచధార వెయ్యకుండా మొత్తం బెల్లంతో కూడా పులగం తయారుచేసుకోవచ్చు. ఈ విధంగా నువ్వుల పులగం తయారవుతుంది. |
| **ఉప అంశం** | : | స్నానపు సబ్బులు తయారీ |
| **కృత్యం పేరు** | : | సబ్బులు తయారీ |
| **కావలసిన పదార్థాలు** | : | 200 గ్రా. కాస్టిక్ సోడా, ఒక కిలో కొబ్బరినూనె, 600 మి.లీ.. నీరు, 200 గ్రా. సిలికేట్, 10 గ్రా. మైనం, 25 మి.లీ. ఎసెన్స్, కావలసినంత రంగు, 200 గ్రా. పౌడరు. |
| **చేయువిధానం** | : | ముందుగా ఒక స్టీలు గిన్నెలో కాస్టిక్ సోడాను నీటితో కలిపి 24 గంటలు ముందుగా నానబెట్టి ఉంచుకోవాలి. తరువాత రోజున మరో స్టీలు గిన్నెలో కొబ్బరినూనె వేసి పొయ్యి మీద పెట్టి అందులో మైనం వేసి కరగనిచ్చి మైనం కరిగాక దింపి వేయవచ్చు.<br>దింపిన తరువాత గోరు వెచ్చగా ఉండగా అందులో సిలికేట్ వేసి బాగా కలపాలి. బాగా జోరుగా ఉండగ అందులో నిన్నరాత్రి నానపెట్టిన కాస్టిక్‌సోడా ద్రవాన్ని కలిపించగా త్రిప్పుతూ ఉండాలి. కొబ్బరినూనె, మైనం సిలికేట్, ద్రావణంలో కాస్టిక్‌సోడా ద్రావణం కలిపిన తరువాత S పౌడరును కావాల్సిన అచ్చురూపంలో వేసి ఆరనిచ్చి 15 రోజుల తరువాత వాడుకోవాలి. |

# గృహ యాజమాన్యం

**ఉపఅంశము** : నీటిని ఆదా చేయడం, ఇంకుడుగుంతల ఏర్పాటు, "వాటర్ హార్వెస్టింగ్"

**కృత్యము** : వృధాగా పోతున్న, వాననీటిని ఆదా చేయడం.

**ఆశించిన ఫలితము** :
- ❖ డాబాలపై పడి వృధాగా కిందికి పోయే నీటిని నిల్వచేసుకుని వాడుకునే ఏర్పాటు తెలుస్తుంది.
- ❖ ఇంకుడుగుంతల ఏర్పాటు తెలుసుకుంటారు.

**ఉపాధ్యాయునికి సూచనలు** :
- ◆ పాఠశాల ఆవరణలో ఇంకుడుగుంతలు ఏర్పాటుచేయించడం ద్వారా ఇంటిలో కూడా పరిసర ఆవరణంలో ఇంకుడుగుంతలను నిర్మించుకోవాలని అవగాహన పొందుతారని తెల్పడం.
- ◆ డాబాలపై పడే వాననీరు నిల్వ చేయడంలో పాఠశాల యాజమాన్య సహాయంతో నిపుణుల సహకారంతో వాననీటిని నిల్వచేసే ట్యాంక్‌ల ఏర్పాటు తెలుసుకుంటారు.

**ఆలోచింపచేసే ప్రశ్నలు** :
1. వాననీటిని డాబాలపైనుంచి వృధా కాకుండా ఎలా కాపాడాలి?
2. Water Harvesting ఎందుకు ?
3. నీటిని పొదుపుగా వాడుకోవడంవల్ల లాభమేమిటి?
4. ఇంకుడుగుంతల ప్రాముఖ్యత ఏమిటి?

**విధానం** :
- ❖ ఇంటివద్ద ఇంకుడుగుంతల ఏర్పాటుకు నిపుణుల ఆధ్వర్యంలో పెద్దవారి సహకారంతో విద్యార్థులు కూడ భాగస్వాములై తమ ఇళ్ళవద్ద నీటిని వృధాపోకుండా కాపాడుకోవచ్చునని అవగాహన కల్పించాలి.
- ❖ డాబాలపై నిల్వఉంచిన నీటిని పద్ధతిప్రకారం కిందికి చేరే ఏర్పాటుచేసి ప్రత్యేక ట్యాంక్‌లు నిర్మించి అందులో ఉండేవిధంగా చూడడం.
- ❖ నీరు వాలుకు పోకుండా అడ్డుకట్టలు వేసి నీటిని సంరక్షించడం.

**అదనపు కృత్యాలు** :
1. డాబాలపై నుండి జారే నీటిని పైపులద్వారా కింది మొక్కలకు అందేవిధంగా ఏర్పాటు.
2. నీరు ఏవిధమైన వనరు? నీటి కొరతకు గల కారణాలు ఏమిటి? దీని పర్యవసానాలు ఏవిధంగా ఉంటాయి?
3. ఒక్కొక్క విద్యార్థి తమఇంట్లో ఒకరోజుకు అందరి అవసరాలకు ఎంత నీరు (లీటర్లలో) వాడుతున్నారో లెక్కగట్టడం (ఇంట్లో ఉన్న జంతువుల అవసరాలతోసహా).
4. కారే కుళాయిదగ్గర 5 ని॥లకు లేదా 1 గంటకు ఎంత నీరు వృధా అవుతుందో లెక్కకట్టి దానిని రోజుకు, వారానికి, నెలకు, సం॥రానికి అన్వయించడం

**ముఖ్యాంశాలు** :
- ❖ నీటిని అవసరంమేరకు వాడుకోవాలి.
- ❖ వృధాగా కారుతున్న కుళాయి కింద మగ్‌ను కాని, బక్కెట్టునుగాని ఉంచి ఒక గంటలో/ ఒకరోజుకు ఎంత నీరు వృధా అవుతున్నదో నమోదు చేసుకుంటే ఎంత నీటిని వృధా చేస్తున్నామో తెలుసుకోవడం.
- ❖ ఒక కుటుంబంలో ఉండే వ్యక్తులనుబట్టి అవసరం, వాడుక, వృధా ఉంటాయి.

# గృహ యాజమాన్యం

**ఉపఅంశము** : ఇంటి బడ్జెట్

**కృత్యము** : ఇంటి ఆదాయ వ్యయాల (నెలకు) గురించి తెలుసుకోవడం, వాటిపై ప్రణాళిక తయారు చేసి అమలు పరచడం ప్రణాళికా వినియోగంలో లోటు పాట్లను గుర్తించి సరిదిద్దుకోవడం.

**ఆశించిన ఫలితము** :
- ❖ బడ్జెట్ వివరాలను తయారు చేయగల్గుతారు.
- ❖ వనరులు ఆదా చేస్తారు.

**ఉపాధ్యాయునికి సూచనలు** :
- ◆ చర్చ మరియు ప్రణాళిక తయారీ మరియు అమలు చేయడం ద్వారా కృత్యాన్ని పూర్తిచేయాలి.
- ◆ బడ్జెట్‌గురించి, ఆదాయవ్యయాల గురించి, విద్యార్థులతో చర్చించాలి. అవగాహన కల్పించాలి.
- ◆ ప్రతి విద్యార్థిని, వారి కుటుంబ ఆదాయాన్ని క్రితం నెల వివిధ అవసరాలు వాటికి చేసిన ఖర్చులను నమోదు చేసుకుని వచ్చేలా చూడడం.

**ఆలోచింపచేసే ప్రశ్నలు** :
1. ఆదాయ వ్యయాలకు ఏమైనా వ్యత్యాసముందా?
2. ఖర్చు చేసే విషయంలో, ఏదైనా అంశానికి సంబంధించిన ఖర్చు వృధా అని మీరు భావిస్తున్నారా?
3. ఖర్చును తగ్గించే అవకాశాలు ఏవి ?

**కృత్య విధానం** :
- ❖ ప్రతి విద్యార్థి, వారి కుటుంబ ఆదాయ, వ్యయాలకు సంబంధించిన వివరాలను, క్రింది పట్టికలో నమోదు చేయించాలి.

| క్ర.సం. | అంశము | ఖర్చు వివరాలు |
|---|---|---|
| 1. | విద్యుత్తు | – |
| 2. | నీరు | – |
| 3. | – | – |
| 4. | – | – |
| 5. | – | – |
| | మొత్తం ఖర్చు = | .................. |

- ❖ ప్రతి విద్యార్థి, ఒక నెల ఇంటి బడ్జెట్‌ను తల్లిదండ్రుల సహాయంతో నిర్వహించేలా ప్రోత్సహించాలి.
- ❖ ఆ నెలలో, క్రితం నెలలో చేసిన మొత్తం ఖర్చును పోల్చుమనాలి.
- ❖ ఇంటి బడ్జెట్ నిర్వహణలో గమనించిన లోటుపాట్లను తరగతి గదిలో చర్చించడం.
- ❖ తరువాత నెలలో, తాను ఎదుర్కొన్న లోటుపాట్లను సరిచేసుకోవడం.
- ❖ వృధాను అరికట్టి, ఆదాచేసుకొనే మార్గాలను అవలంబించడం.

**అదనపు కృత్యాలు** :
1. వనరుల ఆదాపై, వృధా ఖర్చును తగ్గించడంపై సహ విద్యార్థులకు అవగాహన కల్గించుట.
2. ప్రతి ఒక్కరు తన ఖర్చుల వివరాలను నమోదు చేసుకునేలా ప్రోత్సహించడం.
3. ప్రతి విద్యార్థి తమ కుటుంబంలో ఒక సం॥రానికి వచ్చే ఆదాయం మరియు చేసే ఖర్చు వివరాలు తయారుచేయడం, ప్రదర్శించడం.

# వినియోగదారులు - విజ్ఞానము

**ఉపఅంశము** : వినియోగదారుల విజయాల నివేదిక తయారీ.

**కృత్యము** : వినియోగదారుల ఫోరం ద్వారా విజయం సాధించిన వక్తులపై నివేదిక రూపొందించడం.

**ఆశించిన ఫలితము** :
- ✤ వినియోగదారుల ఫోరం పాత్రను అభినందిస్తారు.
- ✤ వినియోగదారుడిగా తాను మోసపోయినప్పుడు ఫోరంను ఆశ్రయించి, విజయాన్ని సాధిస్తాడు.

**ఉపాధ్యాయునికి సూచనలు** :
- ◆ వినియోగదారుల హక్కుల గురించి చర్చించడం.
- ◆ వినియోగదారుల ఫోరం గురించి విద్యార్థులకు తెలియజేయడం
- ◆ విద్యార్థులతో వినియోగదారుల ఫోరంను సందర్శించి దాని ద్వారా, విజయం సాధించిన వ్యక్తుల పేర్లు, చిరునామాలను ఫోరం నుండి సేకరించడం.
- ◆ ఫోరం యొక్క కరపత్రాలను, వార్తా పత్రికలలో ప్రచురించబడిన విజయగాథలను ప్రదర్శించడం.
- ◆ విద్యార్థులకు స్ఫూర్తిని, ప్రోత్సాహాన్నివ్వడం.

**ఆలోచింపచేసే ప్రశ్నలు** :
1. వినియోగదారుడుకున్న హక్కులు ఏవేవి?
2. వినియోగదారుల ఫోరం ఎక్కడెక్కడ ఉన్నాయి ?
3. నకిలీ విత్తనాలు కొన్న రైతులు ఫోరంను ఆశ్రయించే మార్గాలు ఏవి?

**విధానం** :
- ❖ వినియోగదారుల ఫోరం నందు విజయం సాధించిన వ్యక్తిని కలిసి వివరములు సేకరించడము.
- ❖ ఆ వ్యక్తిని తరగతిగదికి పిలిపించి తన అనుభవాలను విద్యార్థులముందు పంచుకోవడం, సమస్యల పరిష్కారానికి సంబంధించి విద్యార్థుల ప్రశ్నలకు జవాబులివ్వడము.
- ❖ వినియోగదారుడు ఎదుర్కొన్న సమస్యలు, ఫోరంను సంప్రదించిన తీరు, విజయాన్ని సాధించిన విధానాన్ని, అతని వివరాలతో చిత్రపటంలో నివేదికను తయారు చేయడం, ప్రదర్శించడం. లాంటి ప్రశ్నలనడగాలి.
- ❖ ఆ హక్కులకు భంగం కల్గితే ఎవరిని ఆశ్రయించాలి?
- ❖ న్యాయం పొందడానికి ఏం చేయాలి?
- ❖ న్యాయం పొందిన వ్యక్తుల ద్వారా సమాచారాన్ని పొంది నీవు ఎలా పోరాడుతావు?

**అదనపు కృత్యాలు** :
1. పత్రికలు, T.V. లో వచ్చే వినియోగదారుడి విజయాలు సేకరించండి.
2. పాఠశాల ప్రార్థనా సమయంలో, S.M.C. సమావేశాల్లో ఈ అంశాలపై చైతన్యవంతం చేయాలి.
3. విజయం సాధించిన వినియోగదారుడి ద్వారా SMC/Teachers సమావేశంలో స్ఫూర్తి కల్గించడం.

